నేటి దినపత్రిక
సూర్య
ఉత్తరాంధ్ర
ఆదివారం 10-12-2023 పేజీలు 6
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం శ్రీకాకుళం




# సముద్రం వేదికగా నావికా విన్యాసాలు

## నావికా దళం సర్వ సన్నద్ధం

## ముఖ్య అతిథిగా హాజరుకానున్న గవర్నర్ అబ్దుల్ నజీర్





**విశాఖపట్నం, డిసెంబర్ 9, మేజర్‌న్యూస్ :**గత కొద్ది రోజులుగా ఆర్కే బీచ్ వేదికగా సాగుతున్న నేవీ డే రిహార్సల్స్ శనివారంతో ముగిసాయి. ఆకాశమే హద్దుగా సత్తా చాటిన నావికా దళం.. ఆదివారం పూర్తి స్థాయి సత్తాను ప్రదర్శించేందుకు సర్వసన్నద్ధమైంది. బాంబు మోతలు.. భీకర యుద్ధాన్ని తలపించే దృశ్యాలతో విశాఖ సాగర తీరం దద్దరిల్లనుంది. నేవల్ ఆపరేషనల్ డెమో ఫైనల్ డిస్‌ప్లే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ హాజరుకానున్నారు. భారత నావికా దళ శక్తి సామర్థ్యాలు తెలియజేసే విధంగా.. మెరైన్ కమాండోలు ఉగ్రవాదులపై దాడులు, స్కై డైవింగ్, హెలికాప్టర్లు, యుద్ధ నౌకలు, విమానాలతో బాంబు దాడులు, రెస్క్యూ ఆపరేషన్ విన్యాసాలు ప్రదర్శనలతో చూపరులం దరిని అబ్బుర పరిచేందుకు సమాయత్త మవుతున్నారు. మూడు మిగతా 2లో



# త్వరలోనే విశాఖ కేంద్రంగా రైల్వే జోన్ పనులు

## కేంద్రమంత్రి అశ్విన్ వైష్ణవ్ వెల్లడి




**విశాఖపట్నం,డిసెంబర్ 9, మేజర్‌న్యూస్:**స్మార్ట్ సిటీ విశాఖపట్నం కేంద్రం దక్షిణ కోస్తా రైల్వే జోన్ (ఎస్‌సీఆర్) పనులు త్వరలో ప్రారంభిస్తున్నట్లు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విన్ వైష్ణవ్ తెలిపారు. జోన్ ఏర్పాటుకు సంబంధించిన స్థల సమీకరణ పనులు చురుగ్గా జరుగుతున్నాయని ఆయన చెప్పారు. అమృత్ భారత్ స్టేషన్‌ల్లో భాగంగా సింహాచలం రైల్వే స్టేషన్ పునరాభివృద్ధి పనులకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విన్ వైష్ణవ్ శనివారం శంకుస్థాపన చేశారు. అనంతరం సింహాచలం రైల్వే స్టేషన్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ జోన్ కార్యాలయం కోసం రాష్ట్ర ప్రభుత్వం విశాఖ నగరంలోని ముడసర్లోవ సమీపంలో స్థలం కేటాయించిందని తెలిపారు. రైల్వే అధికారులు మిగతా 2లో



# చేనేత కార్మికులకు అండగా ఉంటా..

## మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణ దాస్

నరసన్నపేట, డిసెంబర్9 మేజర్‌న్యూస్: నరసన్నపేట మేజర్ పంచాయతీ సూర్యనారాయణ స్వామి దేవాలయం ఎదురుగా ఉన్నటువంటి శ్రీ చౌడేశ్వరి చేనేత సహకార కేంద్రాన్ని మాజీ ఉప ముఖ్యమంత్రి, జిల్లా పార్టీ అధ్యక్షులు నరసన్నపేట శాసనసభ్యులు ధర్మాన కృష్ణదాస్ పరిశీలించారు. అక్కడ దుప్పట్లను నేస్తున్న చేనేత కార్మికుల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. చేనేత కార్మికులకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నరసన్నపేట జెడ్పీటీసీ ప్రతినిధి చింతు రామారావు, పిఎసిఎస్ అధ్యక్షులు పోన్నాన దాలినాయుడు, పట్టణ పార్టీ అధ్యక్షులు పోట్నూరు సాయిప్రసాద్, వైస్ ఎంపీపీ, వెలమ సంక్షేమ సంఘం అధ్యక్షుడు పాగోటి రాజారావు మేజర్ పంచాయతీ సర్పంచ్ బురల్లి శంకర్, మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు సురంగి నర్సింగరావు, పొందర కార్పొరేషన్ చైర్మన్ రాజాపు అప్పన్న, మండలం విప్ వైశ్యరాజు కేశవరాజు, బోరిగివలస సర్పంచ్, బగ్గు రమణయ్య పొన్నాల ప్రసాద్ లు వార్డు సభ్యులు ముద్దాడ అప్పలనాయుడు, తమడాన బాలకృష్ణ , ఒట్టి గణేష్ మానెం శివ, కోటిపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



### 13 నుంచి శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి

# మార్గశిర మాసోత్సవాలు

- నెల రోజుల పాటు మహోత్సవాలకు ఏర్పాట్లు
- 6 లక్షల మంది భక్తులు వస్తారని అంచనా
- గాజువాక, సింహాచలం, మధురవాడల నుంచి భక్తుల కోసం ఉచిత బస్సులు
- శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం చైర్‌పర్సన్ కొల్లి సింహాచలం



**విశాఖపట్నం, డిసెంబరు 9, మేజర్‌న్యూస్:**ఉత్తరాంధ్ర ప్రజల ఆరాధ్య దైవం శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి మార్గశిర మాసోత్సవాలు ఈనెల 13వ తేదీ నుంచి వచ్చే నెల 11 వరకు ఘనంగా నిర్వహిస్తున్నట్లు శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం చైర్‌పర్సన్ కొల్లి సింహాచలం వెల్లడించారు. శనివారం ఉదయం బురుజుపేటలో వున్న అమ్మవారి దేవస్థానం అన్నదాన భవనంలో ఈఓ శిరీషతో కలిసి ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ నెల 13వ తేది ఉదయం 8.01 గంటలకు ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ ఉత్సవాలు ప్రారంభిస్తారని వివరించారు. నెల రోజులు పాటు జరిగే ఈ మహోత్సవాలలో దాదాపు 6 లక్షల మంది భక్తులు అమ్మవారిని దర్శించుకునే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలో నెలరోజుల పాటు దర్శనం కోసం వచ్చే భక్తుల కోసం ప్రత్యేకమైన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. మంచినీటి సదుపాయం, వైద్యసదుపాయం తో పాటు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పోలీసు శాఖ సమన్వయంతో భద్రతా ఏర్పాట్లను చేస్తున్నట్లు తెలిపారు. దేవస్థానం కార్యనిర్వాహణాధికారి(ఈఒ) శిరీష మాట్లాడుతూ, ఉత్సవాలలో భాగంగా అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తుల కోసం కొత్త రోడ్డు జంక్షన్ వద్ద నుండి క్యూలైన్ ఏర్పాటు చేసామన్నారు. భక్తులకు జగన్నాథ స్వామి ఆలయంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. విశాఖ జిల్లా కలెక్టర్ మల్లికార్జున సహకారంతో దేవస్థానానికి వచ్చే భక్తుల కోసం ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అంతేకాకుండా మిగతా 2లో

# ప్రభుత్వం నుంచి ఎలాంటి లబ్ది పొందని వారికి లబ్ది

## అందుకే కేంద్రం వికసిత భారత్ సంకల్పయాత్ర లక్ష్యం

## విశాఖలో ప్రారంభించిన కేంద్ర మంత్రి అశ్వనీ వైష్ణవ్



విశాఖపట్నం, డిశంబరు 9, మేజర్‌న్యూస్ :అన్ని అర్హతలు ఉండి ఇప్పటి వరకు ఎలాంటి ప్రభుత్వ లబ్ది పొందని లబ్ధిదారులకు ప్రభుత్వ లబ్ది చేకూర్చేలా చేయడమే వికసిత భారత్ సంకల్పయాత్ర లక్ష్యమని కేంద్ర రైల్వే, కమ్యూనికేషన్, ఎలక్ట్రానిక్స్ మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజి మంత్రి అశ్వనీ వైష్ణవ్ అన్నారు. శనివారం సాయంత్రం నగరపాలక సంస్థ, జోన్-2 జోడిగుళ్ల పాలెంలో ఏర్పాటు చేసిన వికసిత భారత సంకల్పయాత్ర కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ వికసిత బారత సంకల్పయాత్ర రధాన్ని ప్రారంభించడం ఆనందదాయకంగా ఉందన్నారు. గత 9 సంవత్సరాలలో భారత దేశం ఎంతో అభివృద్ధి చెందిందని, ప్రతి గ్రామంలో రహదారులు, మరుగుదొడ్లు, కరెంటు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మహిళలకు అనేక పథకాల ద్వారా గ్యాస్ సిలిండర్లు, టిట్కో ఇళ్లు, ఉచిత ఆహార దాన్యాల పంపిణి , ఆయూష్మాన్ భారత్ ద్వారా 5లక్షల వరకు ఆరోగ్య సంరక్షణ ఇంకా అనేక పథకాలు ప్రజలకు చేరుతుంది లేనిది అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు ఎవరికి లబ్ది చేకూరలేదో అటువంటి వారిని గుర్తించి భారత సంకల్పయాత్ర ద్వారా లబ్ది చేకూర్చడం జరుగుతుందన్నారు. కోవిడ్ సమయంలో వ్యాక్షిన్ తయారికి పూనుకొని ప్రతి ఒక్కరికి రెండు వ్యాక్షన్లు వేసుకొనేలా కేంద్రప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. దేశంలో 80 కోట్ల మందికి ఉచితంగా నెలకు 5 కేజీల బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ముందుగా ప్రభుత్వ పథకాలను పొందిన లబ్దిదారులతో ముఖాముఖి మాట్లాడి వివరాలు అడిగి




# 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా నిలపాలన్నదే ప్రధానమంత్రి సంకల్పం

- ప్రజలందరి సహకారంతో దీనిని సాధించాలన్నది నరేంద్రమోడి లక్ష్యం
- ప్రజావసరాలు తీర్చే దిశగా రాష్ట్ర ప్రభుత్వంతో కలసి పథకాల అమలు
- వేపాడ మండలం వీలుపర్తిలో కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్
- వికసిత్ భారత్ సంకల్పయాత్రలో పాల్గొన్న కేంద్రమంత్రి
- ప్రపంచస్థాయి రైల్వేస్టేషన్‌గా కొత్తవలస
- విశాఖ-కిరండోల్ ఎక్స్‌ప్రెస్‌కు ఎస్.కోటలో హాల్టు : ఎస్.కోట నియోజకవర్గానికి రైల్వే మంత్రి వరాలు



విజయనగరంబ్యూరో, డిసెంబరు 9, మేజర్‌న్యూస్:దేశ ప్రజలందరి సహకారంతో భారత్‌ను 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతోనే దేశ ప్రధానమంత్రి శ్రీనరేంద్రమోడి పనిచేస్తున్నారని కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ చెప్పారు. దేశంలోని ప్రతి వ్యక్తిలో, ప్రతి గ్రామంలో ప్రతి కుటుంబంలో కొత్త ఉత్సాహం తీసుకురావడం ద్వారా అభివృద్ధి చెందిన దేశంగా తీసుకురావడమే ముఖ్య ఉద్దేశ్యమన్నారు. అందరి తోడుతో అందరి అభివృద్ధి సాధిస్తూ అందరి విశ్వాసం(సబ్ కా సాత్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్) పొందాలన్నది ప్రధానమంత్రి శ్రీ మోడి గారి ముఖ్య ఉద్దేశ్యమని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ సహాయంతో ప్రజలకు అందజేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రజల్లో అవగాహన కల్పించడంతోపాటు వాటిని అర్హులైన వారికి నూరుశాతం అందించే లక్ష్యంతో చేపట్టిన వికసిత్ భారత సంకల్ప యాత్రలో భాగంగా విజయనగరం జిల్లా వేపాడ మండలం వీలుపర్తిలో శనివారం జరిగిన కార్యక్రమంలో కేంద్ర రైల్వేమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ కేంద్రంలో శ్రీ నరేంద్రమోడి ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం గత తొమ్మిదిన్నరేళ్ల కాలంలో దేశంలో ప్రతి కుటుంబానికి ఏదో ఒక ప్రయోజనం చేకూరిందన్నారు.పట్టణ ప్రాంతాలలో మాత్రమే వుండే ఇంటింటికీ కొళాయిల ద్వారా నీటి సరఫరాను, గ్రామీణ ప్రాంతాల్లోనూ అందించడమనేది ఎవరూ ఎన్నడూ ఊహించలేదని, దీనిని ప్రధానమంత్రి సాధ్యంచేసి చూపించారని పేర్కొన్నారు. కోవిడ్ సమయంలో రెండు విడతలుగా ప్రతి వ్యక్తికి ఇచ్చిన వ్యాక్సిన్ ఎందరికో ఆరోగ్య సంరక్షణ కలిగించిందన్నారు.గతంలో ఇంట్లో ఎవరైనా అనారోగ్యం పాలైతే ఆసుపత్రిలో చేర్పించాల్సి వస్తే ఆ ఖర్చులు ఎలా భరించాలనే ఆందోళన వుండేదిన, ఆయుష్మాన్ భారత్ కార్డు ద్వారా రూ.5 లక్షల వరకు ఆరోగ్య బీమా సౌకర్యాన్ని మోడీ ప్రభుత్వం కల్పించిందన్నారు.ప్రజల అవసరాలు తీర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా వివిధ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని చెప్పారు.ఈ సందర్భంగా పి.ఎం.ఉజ్జ్వల యోజన గ్యాస్ పథకం ఎంతమంది అందుకున్నారని కార్యక్రమానికి హాజరైన మహిళలను అడిగి మంత్రి తెలుసుకున్నారుకోవిడ్ సమయంలో ఎంతమంది రెండు దపాలుగా టీకాలు వేసుకున్నారని ప్రశ్నించారు. దీనికి బదులుగా అందరూ చేతులు పైకెత్తి తెలిపారురాష్ట్ర ఉపముఖ్యమంత్రి, జిల్లా ఇన్ చార్జి మంత్రి బూడి ముత్యాల నాయుడు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఎన్నో సంక్షేమ, అభివృద్ధి పథకాలను రాష్ట్రంలో మిగతా 2లో

# డంపింగ్ యార్డ్ తరలింపు మొదటి ప్రాధాన్యత

- సమగ్ర మంచినీటి సరఫరా దిశగా చర్యలు ముమ్మరం.>సమస్యల పరిష్కారం తర్వాతే ఓటు అడుగుతా...>పార్వతీపురం ఎమ్మెల్యే అలజంగి జోగారావు..



పార్వతీపురం,డిసెంబర్9,మేజర్‌న్యూస్: రాజకీయాలలో ఎన్నో పార్టీలు ఎంత మందో నాయకులు ఎన్నెన్నో చెబుతారని జవాబుదారీతనం మాట నిలకడ నిబద్ధత కొంతమందికే సాధ్యమవుతుందని గత ఎన్నికల నాట నియోజకవర్గ పరిధిలో ప్రజల అవసరాలు సామాజికపరమైన సమస్యలు తన దృష్టికి వచ్చాయని ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తన శక్తికి మించి నిరంతరం శ్రమించి సమస్యల సాధనకు కృషి చేశానని పార్వతిపురం నియోజకవర్గ ఎమ్మెల్యే అలజంగి జోగారావు తన అంతర్గతాన్ని బయటపెట్టారు. శనివారం విలేకరులతో ముచ్చటిస్తూ పలు అంశాలపై స్పష్టత ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం జగన్మోహన్ రెడ్డి, ఇతర మంత్రులు ,జిల్లా పెద్దల ఆశీస్సులతోపాటు, ప్రభుత్వ అధికారుల సహకారంతో నియోజకవర్గంలో గత కొన్నాళ్లుగా పాతుకుపోయిన దీర్ఘకాలిక సమస్యల శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టినట్లు అందులో భాగంగానే నియోజకవర్గ నలుమూలల మారుమూల గిరిజన గ్రామాలకు సైతం తారు రోడ్డున నిర్మాణం జరిగిందని తెలిపారు. నాడు నేడు కార్యక్రమంలో భాగంగా ఆసుపత్రులు పాఠశాలలు రాష్ట్రంలో ఏ నియోజకవర్గం నాకు తీసుపోనీ విధంగా అభివృద్ధి చేయడం జరిగిందని గుర్తు చేశారు. అయితే పార్వతీపురం పట్టణ కేంద్రంలో బర్నింగ్ టాపిక్ గా మిగిలిన డంపింగ్ యార్డ్ తరలింపు ప్రక్రియ సన్నహాలు తుది దశకు చేరుకున్నాయని ఎవరు ఎన్ని విధాల ఆటంకాలు సృష్టించిన డిసెంబర్ నెలాఖరు నాటికి డంపింగ్ యార్డ్ తరలింపు జరుగు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అలాగే పట్టణ వాసుల త్రాగునీటి సమస్య పరిష్కారం కోసం ఇప్పటికే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ప్రతిపాదనలు పంపి కోట్లాది రూపాయల వెచ్చించి పనులు చేపట్టడం జరుగుతుందని సంక్రాంతిలోగా సమగ్ర మంచినీటి సరఫరా పథకం పార్వతీపురం మున్సిపాలిటీ వాసులకు దరి చేర్చే విధంగా కృషి చేస్తున్నామని హామీ ఇచ్చారు. గత ఎన్నికల మాట ఇచ్చిన మాట ప్రకారం ప్రధాన సమస్యలైనా ఈ రెండింటిని పూర్తిచేసి రానున్న ఎన్నికల్లో ప్రజల సంతృప్తితోనే ఓటు అడగడానికి వెళ్తానని నమ్మకం పలికారు.

విపక్ష ఆరోపణలకు దీటైన జవాబు త్వరలో...

ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి నేటి వరకు అనునిత్యం ప్రజల్లో ఉంటూ వారి కష్టసుఖాలు పాలుపంచుకొని ముందుకు వెళుతున్నానని పార్టీ అధిష్టానం ప్రభుత్వ నిర్ణయాలు అనుగుణంగా కార్యక్రమాలను ప్రజలకు దరిచేరుస్తూ ప్రజల ఆకాంక్ష మేరకు ముందుకు పోతున్నానని గుర్తు చేశారు. విపక్షాలు పనిగట్టుకుని లేనిపోని నింద ఆరోపణలు చేస్తున్నాయని వాటన్నింటికీ ప్రజాక్షేత్రంలోనే సావ్ వివరంగా వివరణ ఇస్తూ ప్రజల మద్దతు మరింత పొందుతానని ఆ కార్యక్రమం త్వరలో జరగనుందని తెలిపారు. అంతిమ న్యాయ నిర్ణీతలు ప్రజలేనని గుర్తించి వారి సమక్షంలోనే తన కృషిని చిత్తశుద్ధిని పరీక్షించుకొని విపక్షాల నోటికి తాళం వేస్తానని ధీమా వ్యక్తం చేశారు.

# 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా నిలపాలన్నదే ప్రధానమంత్రి సంకల్పం

(మొదటి పేజీ తరువాయి)

మన ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకు అందజేస్తోందన్నారు. రాష్ట్రంలో వలంటీర్లు, సచివాలయ వ్యవస్థ ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని చెప్పారు.జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి మాట్లాడుతూ జిల్లాలో నవంబరు 25 నుంచి వికసిత్ భారత్ సంకల్పయాత్ర నిర్వహిస్తున్నామని చెప్పారు. ఇప్పటివరకు 156 గ్రామాల్లో యీ యాత్ర పూర్తయ్యిందన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను తెలియజేయడంతోపాటు అర్హులందరికీ శతశాతం అందించేలా చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. రైతులు తదితర వర్గాల వారికి పలు పథకాల కింద ప్రయోజనాలను కూడా యీ కార్యక్రమం ద్వారా అందిస్తున్నామని తెలిపారుకేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా జీవన ప్రమాణాలు పెంచేందుకు గత నాలుగున్నరేళ్లుగా ఎన్నో కార్యక్రమాలు చేపట్టాయని ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు చెప్పారు. రాష్ట్రంలో గ్రామ స్థాయిలో ఏర్పాటైన పరిపాలన వ్యవస్థల వల్ల పథకాలను ప్రజలకు అందించడం సులువైందన్నారు.ఎస్.కోట నియోజకవర్గానికి రైల్వేమంత్రి వరాలునియోజకవర్గంలో పర్యటించిన రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ పలు వరాలు ప్రకటించారు. కొత్తవలస రైల్వేస్టేషన్ ను ప్రపంచస్థాయి రైల్వేస్టేషన్‌గా తీర్చిదిద్దుతామని ప్రకటించారు. కె.కె.లైన్‌ను డబుల్ లైన్‌గా మార్పు చేస్తున్నట్టు చెప్పారు. దీనివల్ల యీ మార్గంలో రైళ్ల రాకపోకలు పెరిగి అభివృద్ధి చెందేందుకు మరింత అవకాశం ఏర్పడుతుందన్నారు. విశాఖ - కిరండోల్ ఎక్స్‌ప్రెస్ రైలును ఎస్.కోట రైల్వే స్టేషనులో నిలిపేందుకు చర్యలు చేపడతామని కేంద్ర మంత్రి చెప్పారు. రాష్ట్రంలోని రైల్వే ప్రాజెక్టులకు కేటాయిస్తున్న నిధులను గణనీయంగా పెంచామని కేంద్ర రైల్వే మంత్రి చెప్పారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే రాష్ట్రంలో రైల్వేల ప్రాజెక్టుల కోసం రూ.800 బడ్జెట్ కేటాయించగా, విభజన అనంతరం ఏర్పడిన ఆంధ్రప్రదేశ్‌లో రూ.8000 కోట్లు కేటాయించడం జరిగిందన్నారుయీ సందర్భంగా జిల్లాలోని ప్రభుత్వ శాఖలు స్టాల్స్ ఏర్పాటు చేశాయి. ఆయా స్టాళ్లను కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ సందర్శించారు. వైద్య ఆరోగ్యశాఖ స్టాల్‌ను సందర్శించి నిక్షయ్ మిత్ర కింద టి.బి.రోగులకు పౌష్టికాహారాన్ని అందజేశారు. బ్యాంకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్‌ను సందర్శించి ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమాయోజన, పి.బి.సురక్ష బీమాయోజన, ప్రధానమంత్రి ఎంప్లాయ్‌మెంట్ గ్యారంటీ స్కీమ్ పథకాల కింద లబ్దిదారులకు చెక్కులు అందజేశారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్‌లో భూఆరోగ్య కార్డులు అందజేశారు. పి.ఎం. ఉజ్జ్వల యోజన కింద పలువురు లబ్దిదారులకు గ్యాస్ కనెక్షన్లు అందజేశారు. పి.ఎం.పోషణ యోజన స్టాల్‌ను సందర్శించి మహిళాశిశు సంక్షేమ శాఖ ద్వారా అంగన్‌వాడీ సిబ్బంది తయారుచేసిన బూరెలు తదితర వంట పదార్థాలను రుచి చూసి బాగున్నాయంటూ మెచ్చుకున్నారు.వికసిత్ భారత్ స్టాల్‌ను సందర్శించిన కేంద్ర మంత్రికి సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్స్ అధికారి బి.తారకప్రసాద్ కేంద్ర పథకాల ప్రచార సామాగ్రి గురించి వివరించారు. ఈ సందర్భంగా వికసిత్ భారత్ క్యాలెండర్‌ను కేంద్ర రైల్వేమంత్రి, ఇతర ప్రముఖులు ఆవిష్కరించారు.యీ కార్యక్రమంలో జిల్లాపరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, రాజ్యసభ సభ్యులు జివిఎల్ నరసింహారావు, తూర్పుకోస్తా రైల్వే జనరల్ మేనేజర్, విశాఖ రైల్వే డి.ఆర్.ఎం. రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమంలో భాగంగా ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోడి దేశ రాజధాని నుంచి ఇచ్చిన సందేశాన్ని కేంద్ర మంత్రి ఇతర ప్రముఖులు, కార్యక్రమానికి హాజరైన ప్రజలు తిలకించారు

# మార్గశిర మాసోత్సవాలు

(మొదటి పేజీ తరువాయి)

వికలాంగులు, చంటి పిల్లల తల్లి కోసం కొత్త రోడ్డు జంక్షన్ వద్ద నుండి ఆటో ఏర్పాటు చేశామని తెలిపారు. వికలాంగులకు ప్రత్యేక క్యూలైన్ లు ఏర్పాటు చేసామని తెలిపారు. అదే విదంగా ప్రతి రోజు ఉదయం 7గంటల నుండి 9గంటల మధ్యలో ప్రముఖుల కోసం దర్శనం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గాజువాక, సింహాచలం, మధురవాడ ల నుండి భక్తుల కోసం ఉచిత బస్సులను ఏర్పటు చేయడం తెలిపారు. ఈ నెల 31వ తేదిన సాయంత్రం 6గంటల నుండి వేద సభ, అర్చకసదస్సు నిర్వహిస్తామని,అదే విదంగా జనవరి 2వ తేది సాయంత్రం 4.00 గంటలకు నాదస్వర కచేరి జరుగుతుందన్నారు. జనవరి 6వ తేది మధ్యాహ్నం అంభికా బాగ్ రామాలయం నుండి అమ్మవారి ఆలయం వరకు రధయాత్ర అమ్మవారి మాల ధారణ చేసిన భక్తులతో సాగనుందన్నారు. జనవరి 11వ తేది మధ్యాహ్నం శ్రీ జగనాధస్వామి ఆలయ ప్రాంగణంలో మహా అన్నదాన కార్యక్రమం, సాయంత్రం 4గంటల నుండి 1008 కలశములతో అమ్మవారికిసహస్త్ర ఘటాభిషేకం నిర్వహించడం జరుగుతుందన్నారుఈ కార్యక్రమంలో దేవస్థానం ట్రస్టు బోర్డు సభ్యులు వంకాయల మారుతీప్రసాద్, ధనలత, సురేష్, ఎ.ఇ.ఓ కె.తిరుమలేశ్వరరావు, ఈఈ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# త్వరలోనే విశాఖ కేంద్రంగా రైల్వే జోన్ పనులు

(మొదటి పేజీ తరువాయి)

స్థల పరిశీలన చేసిన తరువాత కార్యాలయం పనులు మొదలవుతాయని ఆయన స్పష్టం చేశారు. దక్షిణ కోస్తా రైల్వే జోన్ పనులను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో కలసి నిర్వహించేందుకు కేంద్రం సిద్దంగా ఉందని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో రైల్వే అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి అశ్విన్ వైష్ణవ్ స్పష్టం చేశారు. రాజకీయాలతో సంబంధం లేకుండా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తోందని అన్నారు. తొమ్మిదేళ్ల క్రితం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు రైల్వే పరంగా రూ. 886 కోట్లు బడ్జెట్ కేటాయించగా నేడు నవ్యాంధ్రప్రదేశ్‌కు రూ. 8,406 కోట్లు కేటాయించిందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో రైల్వే పెట్టుబడులు రూ. 68 వేల కోట్లకు చేరిందని చెప్పారు. రైల్వే పట్ల ప్రధాని నరేంద్రమోదీకి అపారమైన అభిమానం ఉందని అన్నారు. తన బాల్యం రైల్వేతో ముడిపడి ఉండటం వల్ల సెంటిమెంట్‌గా ఈ శాఖపై ప్రత్యేక దృష్టి సారించారని పేర్కొన్నారు. అమృత్ భారత్ పథకంలో భాగంగా దేశంలోని 1309 రైల్వే స్టేషన్లను ఆధునీకరిస్తున్నట్లు తెలిపారు. దీని కోసం రూ. 24,470 కోట్లు వ్యయం అవుతుందని అంచనా వేసినట్లు చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో 18 స్టేషన్లల్లో ఈ పథకంలోకి తీసుకున్నామని అన్నారు. ఉత్తరాంధ్రలో విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం, సింహాచలం, అనకాపల్లి, అరకు, బొబ్బిలి, చీపురుపల్లి, పార్వతీపురం, పలాస ఇచ్ఛాపురం స్టేషన్లు అమృత్ భారత్ పథకంలో పునరాభివృద్ధి చేస్తున్నట్లు మంత్రి అశ్విన్ వైష్ణవ్ వివరించారు. ఈ కార్యక్రమంలో ఎం.పి. జివిఎల్ నరసింహరావు, స్థానిక శాసనసభ్యులు పిజివిఆర్ నాయుడు, పూర్వ ఎం.ఎల్.సి. పి.వి.ఎన్. మాధవ్, భారతీయ జనతా పార్టీ నగర అధ్యక్షుడు ఎం.రవీంద్ర, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాగి విశ్వనాథ్ రాజు, మహిళ నాయకురాలు సుహాసిని ఆనంద్, సీనియర్ నాయకులు నరేంద్ర, స్థానిక నాయకులు బాల రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వరల్డ్ క్లాస్ రైల్వే స్టేషన్‌గా సింహాచలం

వరల్డ్ క్లాస్ రైల్వే స్టేషన్‌గా సింహాచలం అభివృద్ధి చేస్తున్నట్లు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విన్ వైష్ణవ్ తెలిపారు. పుణ్యక్షేత్రం సింహాచలంలో ఉన్న రైల్వే స్టేషన్‌ను అమృత్ భారత్ పథకంలోకి తీసుకున్నట్లు ఆయన చెప్పారు. ఈ మేరకు శనివారం సింహాచలం రైల్వే స్టేషన్‌లో పునరాభివృద్ధి పనులకు కేంద్ర మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం బహిరంగ సభలో మాట్లాడుతూ సింహాచలం క్షేత్రం సంస్కృతి సంప్రదాయానికి అనుగుణంగా స్టేషన్‌ను తీర్చిదిద్దుతున్నట్లు ప్రకటించారు. సింహాచలం గోపురం ఆకారంలో ప్రధాన ద్వారం ఉంటుందన్నారు. స్టేషన్‌కు రెండు వైపులా ద్వారాలు ఉంటాయని అన్నారు. నాలుగు ప్లాట్ ఫారాలకు పెంచుతూ అత్యంత ఆధునిక సౌకర్యాలతో స్టేషన్ రూపురేకలు మార్చుతున్నట్లు చెప్పారు. అండర్ పాస్, ఫ్లై ఓవర్ బ్రిడ్జి కూడా ఉంటుందని అన్నారు. దేశ విదేశాల నుంచి యాత్రికులకు ఈ స్టేషన్ ఒక అనుభూతిని ఇచ్చే విధంగా అభివృద్ధి చేస్తామని అన్నారు. అదే విధంగా ఓకల్ ఫర్ లోకల్ విధానంలో స్థానికంగా లభించిన ఏటి కొప్పాక బొమ్మలు స్టేషన్‌లు విక్రయించనున్నట్లు చెప్పారు. అదే విధంగా మాడుగుల హల్వా కూడా లభ్యమయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. 12 మీటర్ల పొడవులో రూఫ్ ప్లాజా కూడా అందుబాటులోకి వస్తుందని మంత్రి చెప్పారు. జాతీయ, అంతర్జాతీయ ప్రయాణికులకు ఈ రూఫ్ ప్లాజా ప్రత్యేక ఆకర్షణగా ఉంటుందనడంలో ఎలాంటి సందేహం లేదని మంత్రి అశ్విన్ వైష్ణవ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రైల్వే జీఎం మనోజ్ శర్మ, రైల్వే శాఖ ఓఎస్‌డి వేద్ ప్రకాశ్, డిఆర్ఎం సౌరవ్ ప్రసాద్ సహా జోన్, డివిజన్ పరిధిలోని పలువురు సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

# సముద్రం వేదికగా నావికా విన్యాసాలు

(మొదటి పేజీ తరువాయి)

వైపులా సముద్రం ఉండే భారతదేశ రక్షణలో అత్యంత కీలకం నావికాదళం. 1971 కరాచీ హార్బర్ పై జరిగిన దాడి.. పాక్ పై విజయోత్సవాలను గుర్తు చేసుకుంటూ ఏటా డిసెంబర్ 4వ తేదీన ఈస్టర్న్ నేవల్ కమాండ్ ప్రధాన కేంద్రమైన విశాఖ కేంద్రంగా ఈ నేవీ డే వేడుకలు నిర్వహిస్తారు. ఏటా డిసెంబరు 2న ఫైనల్ రిహార్సల్స్, 4న నేవీ డే వేడుకలు విశాఖ సాగర తీరంలో జరుగుతాయి. అయితే ఈసారి మిచౌంగ్ తుఫాను నేపథ్యంలో వాటిని 10వ తేదీకి వాయిదా వేశారు. రెండో తేదీన జరగాల్సిన ఓపి డెమో ఫుల్ డ్రెస్ రిహార్సల్స్ శుక్రవారం ఆర్కే బీచ్ లో జరిగాయి. ఫైనల్ రిహార్సల్స్‌లో నావికా దళ విన్యాసాలు ప్రజలను మరింత విశేషంగా ఆకట్టుకోనున్నాయి. బాంబుల శబ్దాలు, తుపాకీ గుళ్ల వర్షం కాల్పులమోతలతో విశాఖ తీరం దద్దరిల్లనుంది. భారత నావికా దళ శక్తి సామర్థ్యాలు తెలియజేసే విధంగా..మెరైన్ కమాండోలు ఉగ్రవాదులపై దాడులు, స్కై డైవింగ్, హెలికాప్టర్లు, యుద్ధ నౌకలు, విమానాలతో బాంబు దాడులు, రెస్క్యూ ఆపరేషన్ విన్యాసాల ప్రదర్శనలు చూపు తిప్పుకోకుండా చేస్తాయనడంలో అతిశయోక్తి లేదు. ఒకేసారి 20 యుద్ధ విమానాలు, హెలికాప్టర్లు ఆకాశమే హద్దుగా సత్తా చాటుతుంటే.. మరోవైపు 10 యుద్ధనౌకలు విద్యుత్ కాంతులతో సింగారించుకుని విశాఖ సాగర తీరంలో మేము సైతం అంటూ ప్రదర్శన ఇవ్వనున్నాయి. రణ్ విజయ్, శివాలిక్, ఢిల్లీ, కమోర్త యుద్ధ నౌకలతో పాటు ఐఎన్ఎస్ సింధు శస్త్ర సబ్ మెరైన్‌లు సముద్ర గర్భంలో తమ సత్తా చాటుతాయి. హాక్, డార్నియర్, పి8ఐ యుద్ధ విమానాలు, అడ్వాన్స్ లైట్ హెలికాప్టర్, యుహెచ్3హెచ్ హెలికాప్టర్లు ఒళ్ళు గగుర్పొడిచే విన్యాసాలు చేస్తాయి. విదేశీ శత్రువులపై దాడులే కాదు.. ప్రకృతి విపత్తుల సమయంలో సహాయక చర్యలు, సముద్రంలో మునిగిపోతున్న వారిని రక్షించే నావికాదళ విన్యాసాలు ఆకట్టుకోనున్నాయి. వీటన్నింటితో పాటు చెవులకింపైన అత్యంత శ్రావ్యమైన నేవీ బ్యాండ్ ప్రదర్శన నిజంగా ఓ అద్భుతంగా చెప్పుకోవచ్చు. విజయానికి చిహ్నంగా ప్రత్యేకంగా సముద్రంలో యుద్ధ నౌకలను విద్యుత్ దీపాలతో అలంకరించడం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. వేలల్లో హాజరయ్యే సందర్శకుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆదివారం జరిగే తుది వేడుకలకు ముఖ్య అతిధిగా గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ హాజరు కానున్నారు. అదే రోజు తూర్పు నావికాదళాధిపతి రాజేష్ పెంధార్కర్ నేవీ హౌస్‌లో ఏర్పాటు చేసే ఎట్ హోమ్ కార్యక్రమంలో గవర్నర్ నజీర్ పాల్గొంటారు.

# ప్రభుత్వం నుంచి ఎలాంటి లబ్ది పొందని వారికి లబ్ది

(మొదటి పేజీ తరువాయి)

తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున మాట్లాడుతూ విశాఖ అర్బన్ ఏరియాలో నేడు వికసిత భారత సంకల్పయాత్ర ప్రారంభించడం జరిగిందన్నారు. 80 ప్రదేశాలను గుర్తించి రోజుకు రెండు ప్రదేశాలలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, అదే విదంగా ప్రజల నుండి ప్రభుత్వ పథకాలపై ప్రజాబిప్రాయ సేకరణ జరుగుతుందన్నారు. ఇప్పటి వరకు అర్హత ఉండి లబ్ది పొందని లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ముందుగా సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ స్టాల్స్ 1) ఎకో వైజాగ్ ప్లాస్టిక్ వినియోగం పై అవగాహన 2) మలేరియా డెంగ్యూ వ్యాదుల నియత్రణ పై అవగాహన 3) జన ఔషిద కేంద్రం, జనరిక్ మందులు, 4) పి.యం .స్వానిధి 5) పోషణ్ అభియాన్, 6) ఆయూష్మాన్ భారత్, 7) ఆధార కేంద్రం 8) పి.యం .యు వై ఉజ్వల్ స్టాల్ లను మంత్రి సందర్శించారు. 2024 మన సంకల్పం వికసిత భారత్ కేలండరును మరియు బ్రోచర్ ఆవిష్కరించారు. అనంతరం బాక్సింగ్ రంగంలో అర్జున అవార్డు గ్రహిత జయరామిరెడ్డిని సత్కరించారు.

కార్యక్రమం అనంతరం మంత్రి వర్యులు అశ్వనీ వైష్ణవ్ ను జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటు సభ్యులు జి.వి.ఎల్ నర్సింహరావు, జి.వి.ఎం .సి కమిషనర్ సి.ఎం .సాయికాంత్ వర్మ, రైల్వే డి.ఆర్.ఎం సౌరబ్ ప్రసాద్, జిల్లా అధికారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ ఉప ముఖ్యమంత్రికి సత్కారం



**అరకులోయ, డిసెంబర్ 9, మేజర్‌న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కును కాంగ్రెస్ పార్టీ ఆదివాసి మహిళా విభాగం రాష్ట్ర చైర్ పర్సన్, అరకులోయ నియోజకవర్గ ఇన్చార్జ్ పాచిపెంట.శాంతకుమారి ఘనంగా సత్కరించారు. తెలంగాణ రాష్ట్ర సాధారణ ఎన్నికల్లో పోటీ చేసి ఘన విజయం సాధించి ఉపముఖ్య మంత్రిగా ఎన్నికైన ఆయనతో ఆదివాసి బిడ్డ పాచిపెంట. శాంతకుమారి మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందించి శాలువ కప్పి సన్మానిం చారు. హైదరాబాదు బంజారాహిల్స్ లోని నివాస గృహంలో ఉప ముఖ్యమంత్రితో పాటు ఆయన సతీమణి నందినిని కూడా సత్కరించారు. ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో ఎన్నికల పరిశీలకురాలిగా నియమితు లైన ఆదివాసి బిడ్డ పాచిపెంట.శాంతకుమారి కాంగ్రెస్ గెలుపు కోసం కృషి చేసిన విషయం తెలిసిందే. అనారోగ్యంతో బాధపడుతున్నప్పటికీ కాంగ్రెస్ పార్టీ అధిష్టా నం ఆదేశాల మేరకు తప్పనిసరి పరిస్థితుల్లో పార్టీ గెలుపు కోసం ఆమె కొద్ది రోజు లు కుటుంబ సభ్యులకు దూరంగా ఉంటూ విస్తృతంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వ హించి ఆ రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకుల అభినందనలు అందుకున్న విష యం పాఠకులకు విధితమే.

# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



పాయకరావుపేట డిసెంబర్ 9 మేజర్ న్యూస్.ఏఐసిసి మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ జగతా శ్రీనివాస్ ఆధ్వర్యంలో పాయకరావుపేట కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పేద మహిళలకు జగతా శ్రీనివాస్ చేతుల మీదగా కూరగాయల పంపిణీ చేశారు.అనంతరం కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు.సోనియా గాంధీ నాయకత్వంలో దేశం ఎంతో అభివృద్ధి చెందిందని తెలిపారు.రాబోయే రోజుల్లో రాహుల్ గాంధీ నాయకత్వంలో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపడుతుందని ధీమా వ్యక్తం చేశారు.అలాగే పిసిసి అధ్యక్షుడిగా గిడుగు రుద్ర రాజు పదవి చేపట్టి ఏడాది పూర్తి అయిన సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ బలపడి అధికారం చేజిక్కించుకుంది అని అలాగే మన రాష్ట్రంలో కూడా గిడుగు రుద్రరాజు నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ బలపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని సోనియా గాంధీకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

# గ్రానైట్ క్వారీని రద్దు చేయాలి

## కలెక్టరేట్ కు జలకలింగుపురం గ్రామస్తుల వినతి



మెలియాపుట్టి, డిసెంబరు 9, మేజర్‌న్యూస్: తమ గ్రామానికి ఆనుకునివున్న ఇంజాద్రి కొండపై ఏర్పాటు కానున్న గ్రానైట్ క్వారీ పనులను నిలుపుదల చేయాలని కోరుతూ శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ వారి కార్యాలయం నందు గ్రామ ప్రజల తరపున కలెక్టర్ వారి కార్యాలయంలో సూపరెంట్ వారికి దరఖాస్తు అందజేయడం జరిగి ంది. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామం రెవెన్యూ గ్రూపులోని సర్వే నెంబరు వన్ లో కొండపై నిర్వహిస్తున్న గ్రానైట్ క్వారీని నిలుపుదల చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు వర్షాధారమైన తమ భూములకు నీటి లభ్యత కరువైన సందర్భాల్లో వర్షాలు కురవాలని ఈ కొండపై కొలువై ఉన్న ఇంజాద్రి అమ్మవారికి ప్రత్యేక పూజలు సైతం నిర్వహిస్తుంటామని ఈ సందర్భంగా వారు సూపరెంట్ దృష్టికి తీసుకెళ్లారు. రైతుల పరిసర ప్రాంత గ్రామస్తుల మనోభావాల దెబ్బతి నకుండా చూడాలని ప్రైవేట్ వారి నిర్మాణ పనులు నిలుపుదల జరిగేలా ఉన్నత అధికారులు దృష్టికి సమస్యను తీసుకువెళ్లి తమకు న్యాయం చేయాలని కోరారు. వారు స్పందించి సదర అధికారులకు ఈ విషయాన్ని తెలియజేసి తప్పకుండా గ్రామస్తులకు న్యాయం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మర్రిపాడు సి సర్పంచ్ రవ్వల అనురాధ గణపతి రావు మరియు పాతపట్నం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ గేదెల చైతన్య, మెలియాపుట్టి మండల జనసేన నాయకులు దుక్క బాలరాజు, కొల్లి లక్ష్మీనారాయణ, మజ్జి జోగారావు, కొంచా శంకర్రావు, రవ్వల దుర్గారావు, గేదెలు తవిటి నాయుడు పాల్గొన్నారు.

# హర హర మహాదేవ శంభో శంకర

## - శివ నామస్మరణతో మార్మోగిన శ్రీసాయిలింగేశ్వర స్వామి శివాలయం
## - కన్నుల పండుగగా శివపార్వతుల కళ్యాణం



**మధురవాడ, డిసెంబర్ 9, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ 7వ వార్డు పరిధి స్వతంత్రనగర్ లో కొలువై ఉన్న శ్రీ సాయి లింగేశ్వరస్వామి శివాలయంలో ఆపరమ శివునికి ప్రీతిపాత్రమైన కార్తీకమాస పూజలు ఆలయకమిటీ వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు,కార్తీకమాస ద్వాదశి పురస్కరించుకొని శివపార్వతుల కళ్యాణం కన్నుల పండుగగా నిర్వహించారు.అనంతరం స్వామి వారికి 108 కేజీలతో ప్రత్యేకంగా తయారు చేయించిన అన్నంతో అన్నాభిషే కం, అనంతరం సుమారు 3000మంది భక్తులకు భారీ అన్నసంతర్పణ నిర్వహిం చారు. మరియు పరదేశమ్మ కోలాటం గ్రూప్ వారిచే కోలాటం ఆకట్టుకుంది. తిరి గి సాయంత్రం 5గంటల ఆకాశదీపారాధన తధనంతరం రుద్రాభిషేకం, మరి యు రుద్రాహొామం ఆలయ పురోహితులు అధికార్ల కాళిదాసు ఆధ్వర్యంలో నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఉగ్గిన నాగరాజు,పోలిమాటి సునీల్ కు మార్, కరకాని ఈశ్వరరావు, చిన్న, శివ, దత్తిహరి, భక్తులు

# స్వతంత్రనగర్ లో ఘనంగా అయ్యప్పస్వామి వారి అంబలంపూజ!

## మానవాళి ప్రశాంతతకు దైవచింతన ఎంతో అవసరం



**మధురవాడ, డిసెంబర్ 9, మేజర్‌న్యూస్:** మధుర వాడ జీవీఎంసీ 5,7,వార్డ్ ల పరిధి, స్వతంత్రనగర్ లో కె.అప్పలరాజు,రమాదేవి దంపతులు(న్యూ శ్రీ లక్ష్మీ గణపతి రాజు సప్లయర్స్) ఆధ్వర్యంలో..లోలుగు రమేష్ నాయుడు గురుస్వామి(శ్రీ ధర్మశాస్త్ర పీఠం)పర్యవేక్షణలో అయ్యప్పస్వామి అంబలంపూజ ఘనంగా. నిర్వహిం చారు. భారీవ్యయంతో శబరిమలలో సన్నిధానం అలంకరణలో కళ్లకు కట్టినట్లు నిర్మించారు. అధిక సంఖ్యలో అయ్యప్ప దీక్షదారులు,భక్తులు పూజలో పాల్గొన్నారు. మూడు గంటలసేపు స్వాముల శరణఘోషతో స్వతంత్రనగర్ పరిసరాలు మారుమోగాయి.అయ్యప్పస్వామి అంబలంపూజలో స్వామి వారిని ప్రతిష్ఠించి మూడు గంటలు నిర్వహించిన పూజలో అధిక సంఖ్యలో దీక్షదారులు పాల్గొని ఎంతో శ్రద్ధగా తిలకించారు. వేలాది మందికి రకరకాల అల్పాహారాలతో.. బిక్షను అందించారు.భక్తి గీతాలకు అనుగుణంగా స్వాములు నాట్యంతో సందడి నెలకొంది. స్వాముల పై నుంచి పూల వర్షం కురిపించారు. అయ్యప్ప గీతాల గానామృతంతో అయ్యప్ప స్వామి పల్లకి ఊరేగింపు కనుల విందుగా సాగింది.ముఖ్య అతిథులుగా.. టిడిపి రాష్ట్ర కార్యదర్శులు మొల్లిలక్ష్మణరావు,పిళ్ల వెంకటరావు, పురోహితులు అధికార్ల కాళిదాసు, పాల్గొన్నారు.ఈసందర్భంగా మొల్లిలక్ష్మణరావు మాట్లాడుతూ... పూజను ఎంతో ఘనంగా నిర్వహించారని,స్వతంత్రనగర్ ప్రాంతం మొత్తం ఆధ్యాత్మిక కళ సంతరించుకుందని,మానవాళి ప్రశాంతతకు దైవచింతన ఎంతో అవసరమని అన్నారు.

# కాంగ్రెస్ అవినీతి అక్రమాలపై బిజెపి నిరసన

## బిజెపి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అనకాపల్లి లో ర్యాలీ



**అనకాపల్లి, డిసెంబర్ 9, మేజర్‌న్యూస్:** కాంగ్రెస్ ఎంపి అవినీతి అక్రమాలపై అనకాపల్లి నాల్గు రోడ్డుల జంక్షన్ లో శనివారం బిజెపి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నిరసన కార్యక్రమం చేపట్టారు. బిజెపి జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు అద్వర్యంలో ర్యాలీ నిర్వహించి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భం గా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పూర్తిగా అవినీతి అక్రమాలను ప్రోత్సహిస్తూ అవకాసవాద రాజకీయాలను చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా ప్రదాన కార్యదర్శి చదరం నాగేశ్వరరావు, ఒబిసి రాష్ట్ర కార్యదర్శి కర్రి రామ క్రిష్ణ, అసెంబ్లీ కన్వీనర్ బొడ్డేడ నాగేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు వనం సత్యనారాయణ, పొలమరశెట్టి నాగేశ్వరరావు, ఉడా రమేష్, మండల అధ్యక్షులు వి నర్సింగ్ యాదవ్, కపిరి తాతారావు, షేక్ బ్రహాన్, ఆడారి కోటేశ్వరరావు, వి మంగ, ఒ నాగమణి, కొణతాల క్రిష్ణ తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# యువగళం పాదయాత్ర పేటలో దద్దరిల్లాలి!

## - రహదారులన్నీ పసుపు మయం కావాలి ..
## - పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చిన అనిత, ఇంచార్జ్ రామకృష్ణారెడ్డి

**నక్కపల్లి, డిసెంబర్ 9, మేజర్‌న్యూస్:** యువ గళం పేరుతో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి ,మాజీ మంత్రి నారా లోకేష్ చేపట్టిన పాదయాత్ర అనకాపల్లి జిల్లా పాయకరావుపేట నియోజకవర్గానికి చేరుకునేసరికి అశేష ప్రజా బలంతో పాయకరావుపేట నియోజకవర్గం దద్దరిల్లాలని అందుకోసం ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని మాజీ ఎమ్మెల్యే, టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, పొలిట్ బ్యూరో సభ్యురాలు వంగలపూడి అనిత, మాజీ ఎమ్మెల్యే పార్టీ రాష్ట్ర నాయకులు ఏ .రామకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని సారి పల్లి వాని పాలెం వద్ద ఉన్న మాజీ ఎమ్మెల్యే అనిత ఇంటి ప్రాంగణంలో శనివారం జరిగిన పార్టీ కార్యకర్తలు ముఖ్య నాయకులు సమావేశంలో పాదయాత్ర విజయవంతం పై మండలాల వారీగా రాష్ట్రస్థాయిలో ఏర్పాటుచేసిన మండలాల బాధ్యులతో చర్చించారు. టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వంగరపూడి అనిత మాట్లాడుతూ నారా లోకేష్ పాదయాత్ర చారిత్రాతకమైన పాదయాత్రని దాన్ని దృష్టిలో ఉంచుకొని ఇంతవరకు ఏ పాదయాత్ర పాయకరావుపేట నియోజకవర్గం మీదుగా వెళ్లలేదని,ఒక్క నారా లోకేష్ పాదయాత్ర మాత్రమే వెళుతుందని దాని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్క కార్యకర్త నాయకులు మహిళలు పెద్ద ఎత్తున వేలాదిగా తరలి 11వ తేదీ న పాయకరావుపేట కు చేరుకునేటప్పుడు ఘన స్వాగతం పలకాలని కోరారు. తుఫాన్ కారణంగా గ్రామీణ రహదారులు సక్రమంగా లేకపోవడం వలన 20వ తేదీన పాదయాత్ర ముగింపు ఉండడం వలన జాతీయ రహదారి మీదుగానే పాదయాత్ర కొనసాగుతుందని చెప్పారు. పాయకరావుపేట మొదలుకొని విశాఖపట్నం వరకు జాతీయ రహదారి మీదుగానే పాదయాత్ర కొనసాగుతుందని 12వ తేదీ ఉదయం పాయకరావుపేట వైభవ్ లే-అవుట్ దగ్గరనుంచి బయలుదేరే పాదయాత్ర దేవవరం జంక్షన్ వద్ద వేలాదిగా చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కోటవురట్ల పాయకరావుపేట నుంచి కార్యకర్తలు ప్రజలు చేరుకొని ఘన స్వాగతం పలకాలని అన్నారు. గో డిచర్ల వద్దకు వచ్చేసరికి ప్రత్యేకమైన రీతిలో 10,000 మంది మహిళలు తో నారా లోకేష్ కు స్వాగతం పలికేటట్లు ఏర్పాటు చేస్తున్నామని అందుకు పార్టీ కార్యకర్తలు సహకరించాలని కోరారు. అక్కడి నుంచి నేరుగా చిన్న దొడ్డి గళ్ళు చేరుకొని విశ్రాంతి తీసుకున్న అనంతరం రాత్రికి క్రిస్ లేఔట్ చేరుకుంటారని అని చెప్పారు. 12, 13 తేదీల్లో మన ప్రాంతంలోనే పాదయాత్ర కొనసాగుతాది కనుక ఎక్కడ ఏ ఒక్కరు తగ్గకుండా పాయకరావుపేట నియోజకవర్గం రహదారులతో సహా పసుపుమయం కావాలని అందుకు ఎప్పటి నుంచే స్థానిక పార్టీ బాధ్యులు మండల ఇన్చార్జీలతో సమన్వయం చేస్తూ ముందుకు నడవాలని కోరారు. 13వ తేదీ ఉదయం క్రిష్ లే-అవుట్ వద్ద మొదలై పులపర్తి వరకు మన పాదయాత్ర ఊహించిన విధంగా



కార్యకర్తలు నడుమ జరగాలని అన్నారు. పాయకరావుపేట నియోజకవర్గానికి ఈ పాదయాత్రకు చరిత్ర కావాలని ప్రతి గడప కదలి రావాలని అందుకు ప్రతి ఒక్కరు సన్నద్ధం కావాలని అని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పాదయాత్ర నియోజవర్గం ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఉత్తరాంధ్ర ముఖద్వారం పాయకరావుపేట నియోజకవర్గ అక్కడికి ఉత్తరాంధ్ర నాయకత్వంతో చేరుకుంటాదని పేటలో లోకేష్ పలికే స్వాగతం ఉత్తరాంధ్రలోనే చరిత్ర కావాలని అహంకారానికి ..అవినీతికి మధ్య జరిగే ఈ పాదయాత్ర రాష్ట్ర చరిత్రనే మార్చాలని, అది లోకేష్ తోనే సాధ్యమవుతుందని ఎక్కడ చూసినా బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. అటు చంద్రబాబును ఇటు లోకేష్ ను మరో పక్క పవన్ కళ్యాణ్ ను చూసి తాడేపల్లిలో ఆందోళన మొదలైందని అన్నారు. ఫిబ్రవరి మార్చిలో ఎన్నికలు రానున్నాయని, ఈ యువ గళం పాదయాత్ర అందుకు నాంది కావాలని కోరారు. ఏ నోరుతో అయితే అవహేళన చేశారో ఆ నోట్లో నుంచి మాట రాకుండా తాడేపల్లి తగలబడి పోయే విధంగా లోకేష్ పాదయాత్ర కనిపిస్తుందని రెడ్డి అన్నారు. కడపలోనే లోకేష్ పాదయాత్రకు ఘన స్వాగతం లభిస్తే మిగతా చోట్ల ఏ విధంగా ఉందో వైకాపా నాయకులు అర్థం అవుతుందని అన్నారు. చంద్రబాబును టచ్ చేసి టిడిపికి జగన్ మేలే చేశారని అందు కృతజ్ఞతలు చెప్పాలని అన్నారు. 12, 13 తేదీల్లో ఒక్కొక్క కార్యకర్త ఒక్కొక్క సైనికుడై ముందు కు నడవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండల స్థాయిలో రాష్ట్రస్థాయి పరిశీలకులుగా వచ్చిన మాజీ ఎమ్మెల్సీ ఏ. జగదీష్, రాష్ట్ర పార్టీ కార్యదర్శి చింతల రామకృష్ణ, కాకినాడ రామారావు ,మాజీ ఎమ్మెల్సీ బాబురావు మాస్టర్ ,ప్రభాకర్ లు కలిసి పాదయాత్ర విజయవంతం పై మాట్లాడిన అనంతరం గ్రామాల వారీగా చర్చించారు. ఈ సమావేశంలో జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి లాలం కాసినాయు డు, పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వినోద్ రాజు, మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ,పార్టీ జిల్లా నాయకులు జనార్ధన్, గింజాల లక్ష్మణరావు, కురం దాసు నూకరాజు, దేవర సత్యనారాయణ, నల్లల వెంకటరాజు, కొప్పిశెట్టి బుజ్జి, వెలగా శ్రీనివాస్, గోసల శ్రీకాంత్, గుర్రం రామకృష్ణ, పెద్దిరెడ్డి శ్రీనివాసరావు, కోన అప్పలరాజు, నాగరాజు, వెదుళ్ళ పాపారావు,పిక్కి రాంబాబు,గంగరాజు సర్పంచులు ఎంపీటీసీలు పార్టీ గ్రామ స్థాయి నాయకులు, మహిళా అధ్యక్షురాలు రమా కుమారి, ఆకేటి శాంతి తదితరులు ఉన్నారు

## యువగళం పాదయాత్రకు చేయవలసిన కార్యక్రమాల పై చర్చ.



పాయకరావుపేట డిసెంబర్ 9 మేజర్ న్యూస్.నారా లోకేష్ చేపట్టిన యువ గళం పాదయాత్ర 11వ తేదీన పాయకరావుపేట రానున్న నేపథ్యంలో చేయవలసిన కార్యక్రమాల పై మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు గొర్రెల రాజబాబు, తుని పాయకరావుపేట భవన నిర్మాణ కార్మికుల సంఘం అధ్యక్షుడు మజ్జూరి నారాయణరావు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో గొర్రెల, మజ్జూరి వర్గీయులు పాల్గొని యువ గళం పాదయాత్రకు చేయవలసిన కార్యక్రమాల పై చర్చించడం జరిగింది.ఈ కార్యక్రమంలో దేవవరపు ఆనంద్ కుమార్,కలిగట్ల శ్రీను,సుంకర సూరిబాబు, తెదేపా యువ నాయకుడు గొల్లపల్లి నాగు,భజంత్రీలు శివ,పడాల కోటి,ముత్తి జగదీష్,నారపురెడ్డి నానాజీ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుక.



దుంబ్రిగుడ మేజర్ న్యూస్:- కాంగ్రెస్ పార్టీ జాతీయ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ 77వ జన్మదిన వేడుకలను స్థానిక మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. జన్మదిన కేకును కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు పి చిన్నస్వామి,నాయకులు టి సోమేశ్వరరావు, స్థానిక మండల అధ్యక్షుడు బి మోహన్రావు, జి మదన్ రావు ,జి పద్మ, పి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## అంద బాలికకు వికలాంగుల పెన్షన్ మంజూరు చేయాలి



దుంబ్రిగుడ డిసెంబర్ 9 మేజర్ న్యూస్: మండలంలోని గుంటగన్నేల పంచాయతీ సోలాప్ గూడ గ్రామంలోని అందురాలైన కిలో కరుణ అనే బాలికకు వెంటనే వికలాంగుల పెన్షన్ మంజూరు చేయాలని ఆమ్ ఆద్మీ పార్టీ అల్లూరి జిల్లా కన్వీనర్ సుజాత సాల్మన్ డిమాండ్ చేశారు. గురువారం ఆ గ్రామంలో ఆమె సందర్శించి ఓటు నమోదు కార్యక్రమం చేపట్టారు. తల్లిదండ్రులు లేని అనాధ బాలిక అందురాలైన కరుణకు ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని అన్నారు. వెనక ముందు ఎవరు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతుందని చెప్పారు. పింఛన్లు చేయించుకోవడానికి అవగాహన లేక అనేకమంది ఇటువంటి అభాగ్యులు పింఛన్లకు నోచుకోలేకపోతున్నారని చెప్పారు. తక్షణమే స్థానిక సచివాలయ సిబ్బంది స్పందించి వెంటనే అందురాలైన అనాథ బాలికకు వెంటనే పింఛన్ మంజూరు అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. లేని పక్షంలో జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేస్తామని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యువ గళం ముగింపు సభకు ముమ్మర ఏర్పాట్లు



ఆనందపురం,డిసెంబర్9మేజర్ న్యూస్ తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు చేపడుతున్న యువగళం పాదయాత్ర ఈనెల 17వ తేదీతో ముగియనుంది. అయితే ఈ ముగింపు సభ భీమిలి నియోజకవర్గం లో ఏర్పాటు చేయడానికి సన్నాహాలు ప్రారంభమయ్యాయి. తగరపువలస సమీపంలో గల భూమాత లేఔట్ లో నిర్వహించడానికి ఏర్పాట్లు జరుగుతున్నట్లు వేములవలస ఉప సర్పంచ్, యువ నాయకుడు కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ చెప్పారు. ఈ బాధ్యతను మాజీ మంత్రి, విశాఖ ఉత్తర ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు కి అప్పగించారని అతని ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు జరుగుతున్నట్లు చెప్పారు. ఈ సభలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, జనసేనాని పవన్ కళ్యాణ్ ల తో పాటు మిగతా క్యాడర్ అంతా హాజరవుతారని ఇందుకోసం గంటా శ్రీనివాసరావు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఉత్తరాంధ్ర జిల్లాల నుండి భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వచ్చే అవకాశం ఉందని ముందస్తుగా పక్కా ప్రణాళికతో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా గంటా శ్రీనివాసరావు పటిష్ట చర్యలు చేపడుతున్నట్లు కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ పేర్కొన్నారు.

## ఘనంగా చెనుపాటి లక్ష్మయ్య వర్ధంతి




దుంబ్రిగుడ డిసెంబర్ 9 మేజర్ న్యూస్: ఉపాధ్యాయ సమస్యలపై అలుపెరుగని పోరాటం సాగించిన చెన్నుపాటి లక్ష్మయ్య 55వ వర్ధంతిని స్థానిక యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలో ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం యుటిఎఫ్ జిల్లా కౌన్సిలర్ ఎస్ కన్నయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పట్ల చెన్నుపాటి ఎనలేని పోరాటం సాగించారన్నారు. ఆయన చేసిన పోరాటం నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయకాన్ని అందిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల ట్రెజరర్ ఎం మోహన్, ఎల్బీ దుక్కు, రాము , మేఘనాథ్,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్ర స్పోర్ట్స్ కిట్లను పంపిణీ చేసిన డిప్యూటీ సీఎం బూడి

**దేవరాపల్లి, డిసెంబర్ 9, మేజర్‌న్యూస్ :** మండలంలోని 20 సచివాలయాలకు ఆడుదాం ఆంధ్ర స్పోర్ట్స్ కిట్లను డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు పంపిణీ చేశారు. దేవరాపల్లి సచివాలయం 1 వద్ద శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. డిసెంబర్ 15 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభం కానున్న ఆడుదాం ఆంధ్ర క్రీడా సంగ్రామానికి సంబంధించిన కిట్లు మండలానికి చేరుకోగా వాటిని మండల పరిధిలోని సచివాలయాలకు అందజేస్తున్నామన్నారు . మండల కేంద్రానికి మూడు, ప్రతి సచివాలయానికి ఒక్కొక్క కిట్లు చొప్పున అందించారు. ఒక క్రికెట్ కిట్టు, షటిల్, బ్యాట్మెంటన్,టెన్నికాయిట్, వాలీబాల్ కిట్లను మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కర్రిసత్యం, ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి, వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు కిలపర్తి భాస్కరరావు, స్థానిక సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ, వైస్ ఎంపీపీ చింతల బుల్లిలక్ష్మి, ఎంపీటీసీ మొల్లి కృష్ణమూర్తి, వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ వరదపురెడ్డి సింహాచలం నాయుడు,వైసిపి మండల పార్టీ అధ్యక్షులు బూరె



బాబురావు, కర్రీ సూరి నాయుడు, జె ఎస్ సి మండల కన్వీనర్ కె.వి రమణ, వరదపురెడ్డి లలితా నాయుడు, ఎంపిడీవో సిహెచ్ సుబ్బలక్ష్మి, సచివాలయం కార్యదర్శి ఎస్. శ్రీనివాసరావు,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎం.అలమండ-మామిడిపల్లి రోడ్డుకు మోక్షం



- రూ. 2 కోట్ల 80 లక్షలతో తారు రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన
- డిప్యూటీ సీఎం బూడికి అభినందనలు తెలిపిన ప్రజలు

దేవరాపల్లి, డిసెంబర్ 9,మేజర్‌న్యూస్ : 50 ఏళ్ల నాటి కళ నేడు నెరవేరింది. డిప్యూటీ సీఎం, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి బూడి ముత్యాలనాయుడు కృషితో రెండు గ్రామాల మధ్య రాకపోకలకు మార్గాన్ని సుగమం చేసిన మంత్రి బూడి ముత్యాల నాయుడుకు ప్రజలు జేజేలు పలికారు. ఆ గ్రామాలకు ఏకంగా తారు రోడ్డు వేయించడంతో ఆ రెండు గ్రామాల ప్రజలు ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. జై బూడి అంటూ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. మండలంలోని ఎం.అలమండ-మామిడిపల్లి గ్రామాల మధ్య నాలుగున్నర కిలోమీటర్ల మేర తారు రోడ్డు నిర్మాణానికి రెండు గ్రామాల సర్పంచులు కర్రి సూరినాయుడు, దాడి జగన్నాథరావు (జగన్), మాజీ సర్పంచ్ పోతల లక్ష్మీ శంకర్ ఆధ్వర్యంలో కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన పనులు ప్రారంభించారు. దింతో తారు రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా రూ. 2 కోట్ల 80 లక్షల రూపాయలతో ఈ తారు రోడ్డు నిర్మాణ పనులు చేపట్టేందుకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించిన డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడుకు వారు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పోతల వెంకటరమణ, పోలిపురెడ్డి వెంకటరమణ, ఇరు గ్రామాల పెద్దలు, పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పెద్ద చెరువులో చేపల మృతికి కారకులెవరు

-ఫార్మా వ్యర్థజలాల మరి ఏదైనా కారణమా
-సంవత్సరాల గడుస్తున్న కనిపెట్టలేని సంబంధిత శాఖలు

పరవాడ డిసెంబర్9, మేజర్ న్యూస్:ప్రతి ఏడాదిలాగే ఈ ఏడాది కూడా భారీ తుఫాను రావడంతో వర్షాలు పడ్డాయి పరవాడ పెద్ద చెరువులో చేపల మృతి చెందాయి. గత నాలుగేళ్లుగా ఇదే సంఘటన జరుగుతూనే ఉంది. సమీపంలో ఉన్న ఫార్మాసిటీ పరిశ్రమల వ్యర్థ జలాల కారణంగానే చేపలు మృతి చెందాయి అంటూ పలువురు ఆందోళనలు చేయడం ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడం జరుగుతూనే ఉంది. ప్రతి ఏడాదిలాగే ఈ ఏడాది కూడా పెద్ద చెరువులో చేపల మృతి చెంది నీటి పై తేలియాడుతు ఉండడంతో పరవాడకు చెందిన కొన్ని రాజకీయ పార్టీల నాయకులు అక్కడకు చేరుకుని చేపల మృతికి కారణం ఫార్మా వ్యర్థ జలలే అంటూ శనివారం మరో మారు ఆందోళనకు దిగారు. పరవాడలో ప్రతి సంవత్సరం చెరువుల్లో చేపలు మృతికి ఫార్మా వర్థజాలలే కారణం అంటూ జిల్లా కలెక్టర్ నుండి కాలుష్యం నియంత్రణ మండలి స్థానిక అధికారులకు ఇక్కడ రాజకీయ పార్టీ నాయకులు , ప్రజలు ఫిర్యాదులు చేస్తూనే ఉన్నారు. కనీసం వీటిపై సంబంధిత అధికారులు తగిన విచారణ కూడా నిర్వహించలేని పరిస్థితుల్లో సంబంధిత అధికారులు ఉన్నారు . చేపల మృతికి కారణాలను తెలుసుకోవలసిన అధికారులు మౌనం దాల్చడంతో తరచూ ఈ ప్రాంతంలో ఆందోళనలు



జరుగుతూనే ఉన్నాయి. ఫార్మా వ్యర్థాలు చెరువుల్లో కలవడానికి కారకులపై చర్యలకు అధికారులు ఎందుకు వెనకాడుతున్నారని ప్రజలు ప్రజలు ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు. చెరువులో చేపల మృతికి సంబంధిత అధికారులు పూర్తి బాధ్యత వహించి కారణాలు తెలుసుకొని చెరువులలో చేపల మృతిచెందకుండా తగిన చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు. మరోవైపు ఫార్మా పరిశ్రమల నుండి వ్యర్థ లు బయటకు రాకుండా తగిన చర్యలు తీసుకునే విధంగా కాలుష్యనియ త్రణ మండలి అధికారులు కఠిన చర్యలు చేపట్టాలని కూడా పలువురు కోరుతున్నారు.

## దేవరాపల్లిలో భారీగా గౌరమ్మ అమ్మవారి సారె ఊరేగింపు



- అమ్మవారిని దర్శించుకున్న డిప్యూటీ సీఎం బూడి
- అంగరంగ వైభవంగా గౌరీ పరమేశ్వరుల అనుపు మహోత్సవం
- కోలాహాలంగా మారిన గ్రామ పురవీధులు

దేవరాపల్లి, డిసెంబర్ 9,మేజర్‌న్యూస్ : మండల కేంద్రం దేవరాపల్లిలోని గౌరీ పరమేశ్వరుల అనుపు మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. స్థానిక గౌరీ పరమేశ్వరుల ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గత నెలలో గౌరీ పౌర్ణమి నాడు నెలకొల్పిన గౌరీ పరమేశ్వరుల ఉత్సవాలు శనివారంతో ఘనంగా ముగిశాయి.ఈ ఉత్సవాల్లో భాగంగా మధ్యాహ్నం అమ్మవారికి నైవేద్యంగా భక్తులు సమకూర్చిన భారీగా సారెను ఊరేగించారు.ఈ కార్యక్రమాన్ని డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు ప్రారంభించారు. అంతకుముందు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా గౌరీ పరమేశ్వరుల ఉత్సవ కమిటీ సభ్యులు డిప్యూటీ సీఎం బూడిని సత్కరించారు. ఊరేగింపులో మంత్రి ఎడ్ల బండిని తొలి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అదే రోజు రాత్రి గ్రామ పురవీధుల్లో అమ్మవారి అనుపు మహోత్సవం జరిగింది. దీంతో గ్రామ పురవీధుల్లో పండగ సందడి నెలకొంది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి, జడ్పిటిసి కర్రి సత్యం, వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు కిలపర్తి భాస్కరరావు,స్థానిక సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ, ఎంపీటీసీ మొల్లి కృష్ణమూర్తి, వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ వరదపురెడ్డి సింహాచలం నాయుడు, వైసిపి మండల పార్టీ అధ్యక్షులు బూరె బాబురావు,కర్రీ సూరినాయుడు,జెసిఎస్ మండల కన్వీనర్ కె.వి రమణ, వరదపురెడ్డి లలితా నాయుడు, గౌరీ పరమేశ్వరులు ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ లిస్టులు సవరించక పోతే తెలుగుదేశం పార్టీ అధ్వర్యంలో ఆందోళన

### టిడిపి జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగజగదీష్

అనకాపల్లి, డిసెంబర్ 9,మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ లో ఓటర్ లిస్ట్ లలో గందరగోళ పరిస్థితి నెలకొందని, ఇలాంటిది ఏనాడు చూడలేదని, అనకాపల్లి పార్లమెంటు పరిధిలో 79559 ఓట్లు తొలగించకపోతే తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు అన్నారు. తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ కార్యాలయంలో శనివారం జరిగిన సమావేశంలో నాగ జగదీష్ మాట్లాడుతూ ఓటర్ లిస్టులలో తప్పులను సరిచేయాలని ఆయన అన్నారు. పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ కే.కే.వి.ఏ నారాయణరావు మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గంలో జీరో డోర్ నెంబర్ తో వందల సంఖ్యలో ప్రతి చోటా నమోద చేశారని రెండు మూడు బూత్ లో డబుల్ ఎంట్రీలు వలస వెళ్లినవారు, చనిపోయిన వారు పేర్లతో ఉన్నాయన్నారు. రానున్న శాసనసభ పార్లమెంట్ ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రావాలని అడ్డదారులు తొక్కుతున్నారన్నారు. దీనికి ప్రభుత్వ యంత్రాంగ%శీ%, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు సహాయంతో ఇటువంటి కుట్రలు కుయుక్తులతో దొంగ ఓట్లు నమోదు చేయించారని నారాయణ రావు అరోపించారు. పార్లమెంట్ అధికార ప్రతినిధి కడిమిశెట్టి నరసింగరావు మాట్లాడుతూ ఓటర్ లిస్టులు గత నెల రోజుల నుండి ఓటర్ వెరిఫికేషన్ కు ఎన్నికల కమిషన్ రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల అధికారులకు నిర్దిష్టమైన ఆదేశాలు



ఇస్తూ దొంగ ఓట్లను తొలగించాలని, చనిపోయిన వారు, వలస పోయిన వారిని, డబుల్ ఎంట్రీలు, ఒకే డోర్ నెంబర్ తో వందల సంఖ్యలో ఉన్న ఓట్లను తొలగించి సరియైన ఓటర్ లిస్టులను రాజకీయ పార్టీలకు ఇవ్వాలని ఎన్నికల అధికారులకు ఎన్నికల కమిషన్ ఆదేశించినా వాలంటరీల సహాయంతో అధికార పార్టీ సభ్యులు ఆదేశాలతో బి ఎల్ వోలు పనిచేస్తున్నారని క్షేత్రస్థాయిలో తప్పులను సవరించకపోతే తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని సక్రమమైన ఓటర్ లిస్టులో డిసెంబర్ 15వ తేదీ నాటికి అవకతవకలన్నీ గుర్తించి ఇచ్చిన ఫిర్యాదుల సరిచేసి నూతన ఓటర్ లిస్టులను తయారు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ధనాల విష్ణు చౌదరి, కుప్పిలి జగన్మోహన్, బోడి వెంకటరావు, కాయలు ప్రసన్న ,మల్ల గణేష్, పొలిమేర నాయుడు ,బుద్ధ భువనేశ్వరరావు, బుద్ధ మహాలక్ష్మి నాయుడు ,సాలాపు నాయుడు, దాడి వేణు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి, జనసేన పార్టీలకు గట్టి షాక్

దేవరాపల్లి / కె. కోటపాడు, డిసెంబర్ 9 (మేజర్ న్యూస్) : కె.కోటపాడు మండలంలోని చౌడువాడ పంచాయతీ శివారు చౌడువాడ మల్లంపాలెం గ్రామ టీడీపీ, జనసేన పార్టీలకు చెందిన 70 కుటుంబాలు టిడిపి, జనసేన పార్టీలకు గట్టి షాక్ ఇచ్చాయి. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు సారథ్యంలో సంక్షేమ, అభివృద్ధి, అరోగ్య ఆంధ్రప్రదేశ్ నిర్మాత సిఎం జగన్ నాయకత్వంలో చౌడువాడ పంచాయతీని సమిష్టిగా అభివృధి చేసుకుంటామని, మంచి నాయకత్వం వైపు అడుగులు వేస్తున్నామని, నూతనంగా చేరిన వారు పేర్కొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా నిస్వార్థమైన రాజకీయ సేవ చేయాలని, నిత్యం ప్రజలతో అవినాభావ సంబంధం కలిగి ప్రజలు అవసరాలు తెలుసుకుని సమగ్ర అభివృద్ధి ఏ విధంగా చేస్తున్నానో అదే బాటలో నూతనంగా చేరిన వారు కొనసాగాలని పిలుపునిచ్చారు. సీఎం జగన్ సారథ్యంలో వైసీపీ పార్టీ ద్వారా ప్రజలకు నిస్వార్థమైన సేవలు అందించడానికి



ఏకతాటి పైకి రావడం పట్ల మంత్రి హర్షం వ్యక్తం చేశారు. సుందరపు గంగాధర్ ఆధ్వర్యంలో శనివారం 70 కుటుంబాలకు చెందిన 90 మంది కార్యకర్తలకు ఉప ముఖ్యమంత్రి బూడి స్వగ్రామం తారువలో వైసిపి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కుమార సోమునాయుడు, కుమార వెంకటరమణ, మోదునాయుడు కనకారావు, ఎర్రి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# సూర్య అనకాపల్లి-అల్లూరి

## 11 న అనకాపల్లి శ్రీ చౌడేశ్వరి సాంబశివ శూలాలు మహోత్సవం

### అనకాపల్లి ఎంపీ డాక్టర్ బి.వి సత్యవతి చే కరపత్రాలు ఆవిష్కరణ



**అనకాపల్లి, డిసెంబర్ 9, మేజర్‌న్యూస్:**అనకాపల్లి చినరాజపేట లోని శ్రీ చౌడేశ్వరి సాంబశివ శూలాలు మహోత్సవం ఈనెల 11 న నిర్వహించనున్నట్లు శూలాలు మహోత్సవం సలహా సభ్యులు, సిద్దార్థ సోషల్ సర్వీస్ కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బల్లా నాగభూషణం తెలిపారు. స్థానిక వివేకానంద నగర్ లో ఎంపీ కార్యాలయంలో శనివారం ఎంపీ డాక్టర్ బి.వి సత్యవతి చే మహోత్సవం కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ సత్యవతి మాట్లాడుతూ ఈ శూలముల మహోత్సవానికి అనకాపల్లిపట్టణం లో ఒక ప్రత్యేకత కలిగి ఉందన్నారు. శివ భక్తులు శరీరంల పై అనేక చోట్ల శూలములను గుచ్చుకొని శివ తాండవ నృత్యాలు చేస్తూ శివుని ఆరాధిస్తారన్నారు. ఇంతటి విశిష్టత కల్గిన ఈ శూలాల మహోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు.సిద్దార్థ సోషల్ సర్వీస్ కల్చరల్ అసోసియేషన్,అధ్యక్షులు, శూలముల మహోత్సవ సలహా సభ్యులు బల్లా నాగభూషణం మాట్లాడుతూ ఈ మహోత్సవంలో నేలవేషాలు,తాడి పెద్ద సేవలు, డ్యాన్స్ బేబీ డ్యాన్స్,సినీ సంగీత విభావరి,తప్పెడ గుళ్ళు, శక్తి వేషాలు,మంచు శివలింగం తదితర ఎన్నో ఆకర్షణీయమైన సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ కె.విష్ణుమూర్తి,పాయకరావుపేట పరిషత్‌సభ్యులు ఆర్.చంద్రరావు,సాంబశివ శూలముల కమిటీ సభ్యులు వేమన సంతోశ్,లోక నాథం కృష్ణ బాబు,విశ్వ హిందూ పరిషత్ సభ్యులు ఐ.వి.కూర్మనాథం,సిద్దార్ధ సంస్థ ఉపాధ్యక్షులు వినకోట నీలేశ్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## పీలావారి గౌరీ పరమేశ్వరుల ఆలయ ప్రాంగణంలో భారీ అన్నసమరాదన



**అనకాపల్లి, డిసెంబర్ 9, మేజర్‌న్యూస్:**స్థానిక గవరపాలెం లోని పీలావారి గౌరీ పరమేశ్వరుల ఆలయ ప్రాంగణంలో శ్రీ వినాయక గౌరీ సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం భారీ అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిలుగా అనకాపల్లి ఎంపీ డాక్టర్ బి.వి సత్యవతి, వైసీపీ జిల్లా గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు డాక్టర్ కె. విష్ణుమూర్తి దంపతులు, ఎస్ డి గ్రూప్స్ అధినేత కాండ్రేగుల శ్రీరామ్, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగజగదీశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే, టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి పీలా గోవింద సత్యనారాయణ, టిడిపి రాష్ట్ర బిసి సాధికార కన్వీనర్ మళ్ళ సురేంద్ర, బొడ్డేడ భాగ్యలక్ష్మి కుటుంబ సభ్యులు, బుద్ధ రమణాజీ తదితర ప్రముఖులు హాజరై భారీ అన్నసమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారు శ్రీ గౌరీ పరమేశ్వరులను దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ పది వేల మందితో భారీ అన్నసమారాధన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన శ్రీ వినాయక గౌరీ సేవా సమితి వారితో పాటు సహకరించిన వారందరికీ ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఇదిలావుంటే ఆలయాన్ని అలంకరించిన తీరు అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఆలయ గౌరవాధ్యక్షులు కొణతాల రఘునాథ్, శాశ్వత చైర్మన్ భీమరశెట్టి వరహానూకరాజు, అధ్యక్షులు బీమరశెట్టి శ్రీనివాసరావు, కార్యదర్శి బుద్ధ బల్లమ్మ నాయుడు, కోశాధికారి బీమరశెట్టి లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు మారిశెట్టి జగన్నాథరావు, జాయింట్ సెక్రెటరీ దాడి రామకృష్ణ, బుద్ధ శ్రీనివాసరావు, కొణతాల కృష్ణ, బుద్ధ శివ,ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## టీడీపీ అధికారంలోకి రాగానే భవిష్యత్తుకు గ్యారెంటీ పథకాలు అమలు



**అనకాపల్లి, డిసెంబర్ 9, మేజర్‌న్యూస్:** గవరపాలెం జివిఎంసి 81వ వార్డులో తెలుగుదేశం పార్టీ అధ్వర్యంలో శనివారం భవిష్యత్తుకు గ్యారెంటీ- బాబు ష్యూర్టీ కార్యక్రమం ఇంటింటా విస్తృత ప్రచారం చేపట్టారు. ముఖ్య అతిథిగా హాజరైన మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పీలా గోవింద సత్యనారాయణ ఇంటింటికీ వెళ్లి భవిష్యత్తుకు గ్యారెంటీ పథకాలను ప్రజలకు,మహిళలుకు వివరించారు.టీడీపీ అధికారంలోకి రాగానే సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తాం అని హామీ ఇచ్చారు.టీడీపీ అధికారంలోకి రాగానే ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తామన్నారు.జగన్ మోహన్ రెడ్డి రహిత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమే టీడీపీ, జనసేన లక్ష్యమన్నారు.చంద్రబాబు నాయుడు పాలన కోసం రాష్ట్ర ప్రజలందరూ ఎదురుచూస్తున్నారు అని అన్నారు.టీడీపీ అధికారంలోకి రాగానే యువతకు ఇరవై లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర బీసీ సాధికార కన్వీనర్ మళ్ళ సురేంద్ర, పీలా శ్రీనివాస రావు, కాండ్రే గుల చిన్నా, కాండ్రేగుల రాజు,మోయ్య నూకరాజు, భాను చంద్ర అఖిల్, అధికసంఖ్యలో నాయకులు కార్యకర్తలు మహిళలుొపాల్గొన్నారు.

## సరస్వతి విద్యా సేవా సమితి ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం



పాయకరావుపేట డిసెంబర్ 9 మేజర్ న్యూస్.శ్రీ సరస్వతి విద్యా సేవా సమితి ఆధ్వర్యంలో మంగవరం ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ స్వరాజ్యం, డాక్టర్ సంకీర్త చేతుల మీద గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు గొర్రెల శివ రామకృష్ణ,గుండ్ర గంగ, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

